


# పెన్ పవర్




తెలుగు దిన పత్రిక ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 135 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు మంగళవారం 20 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :135 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE TUE 20 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 135 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు మంగళవారం 20 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :135 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE TUE 20 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## ఆ ఘటనలు చాలా వరకు మత ప్రమేయం లేనివే

**పెన్ పవర్ డెస్క్:**గత ఏడాది తమ దేశంలో మైనారిటీలకు సంబంధించిన ఘటనల్లో చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగినవారు చేసినవే అని బంగ్లాదేశ్ పేర్కొంది. మతపరమైన ఉద్దేశాలు కారణం కాదని తెలిపింది. కొంతకాలంగా బంగ్లాదేశ్‌లో మైనారి టీలే లక్ష్యంగా జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలంటూ భారత్ ఒత్తిడి తీసుకొచ్చిన వేళ ఈ ప్రకటన వెలువడింది .మైనారిటీలకు సంబంధించి గతేడాది 645 ఘటనలు చోటుచేసుకున్నట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్

- మిగతా 7లో...

# ఇరవై ఏళ్లుగా చెబుతున్నాం.. ఇప్పుడు టైమొచ్చింది

- గ్రీన్ లాండ్ స్వాధీనంపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- తమ సూచనలను డెన్మార్క్ పెడచెవిన పెట్టిందని విమర్శ
- ఇన్నాళ్లుగా వేచి చూశాం.. ఇక తమ నియంత్రణలోకి తీసుకుంటామని వ్యాఖ్య

- మిగతా 7లో...



# భారత్‌కు వచ్చే పెట్టుబడుల్లో.. ఒక్క ఏపీకే 25 శాతం

- స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం చంద్రబాబు బృందం భేటీ
- ఏపీకి స్విస్ పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రధానంగా చర్చ
- టెక్నాలజీ, ఫార్మా రంగాల్లో భాగస్వామ్యానికి ఆహ్వానం
- విద్యా సంస్థల మధ్య సహకారంపైనా కీలక చర్చలు
- ఇండియా-జుఖీూా ఒప్పందంతో ఏపీకి ప్రయోజనమని లోకేశ్ ధీమా



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు బృందం స్విట్జర్లాండ్ కు తరలివెళ్లింది. ఈ క్రమంలో వారు స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్‌తో జ్యూరిచ్‌లో సమావేశమయ్యారు. దీనిపై లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ-స్విట్జర్లాండ్ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు స్విస్ కంపెనీలను ప్రోత్సహించడంపై ఈ భేటీలో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు లోకేశ్ తెలిపారు. టెక్నాలజీ, మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, రైల్వే, ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్ వంటి కీలక రంగాల్లో స్విస్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు గల అవకాశాలను ఈ సందర్భంగా లోకేశ్ వివరించారు. పారిశ్రామిక రంగంతో పాటు విద్యా రంగంలోనూ సహకారంపై చర్చించారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఫార్మా, వైద్య పరికరాలు, స్టార్టప్‌ల రంగాల్లో స్విట్జర్లాండ్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఏపీలోని విద్యా సంస్థల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించారు. దీని ద్వారా ఏపీకి చెందిన నిపుణులు, విద్యార్థులు, తెలుగు ప్రవాసులకు మరిన్ని అవకాశాలు

లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే కుదిరిన ఇండియా-జుఖీూా (ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్) ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, ఉద్యోగాలు, ఆవిష్కరణల పరంగా ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని మంత్రి లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ఏపీకి స్విస్ పెట్టుబడులు రావడానికి మార్గాన్ని సుగమం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



## ఆఫీస్‌లో రాసలీలలు..

### డీజీపీ ర్యాంకు అధికారి బాగోతం

- మహిళతో రాసలీలలు... తీవ్ర వివాదంలో కర్ణాటక డీసీఆర్‌ఈ డీజీపీ రామచంద్రరావు
- డీజీపీ స్థాయి అధికారి రామచంద్రరావు రాసలీలల వీడియోలు వైరల్
- ఆఫీసులోనే మహిళతో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు
- అవి మార్ఫింగ్ వీడియోలని ఖండించిన డీజీపీ
- ఘటనపై నివేదిక ఇవ్వాలని ఆదేశించిన సీఎం సిద్ధరామయ్య
- గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులోనూ డీజీపీపై ఆరోపణలు

- మిగతా 7లో...



## టీం 11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా?

- జ్యూరిచ్ లో తెలుగు డయాస్పొరా సమావేశం
- సీఎం చంద్రబాబుతో పాటు పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏపీకి రావొద్దని ఏడుపుగొట్టు టీం కంపెనీలకు ఈమెయిల్స్ పెడుతోందని విమర్శలు
- అర్థమైందా రాజా అంటూ పరోక్ష వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:**"ఏపీలో ఉన్న టీం 11' ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి వస్తారా? అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం తాము ప్రయత్నిస్తుంటే, ఏపీకి రావొద్దని ఆ 'ఏడుపుగొట్టు టీం' కంపెనీలకు ఈ-మెయిల్స్ పెడుతోందని ఆరోపించారు. కోడికత్తి, బాబాయి హత్య, ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్న క్రెడిట్ మాత్రమే వారికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన ఆయన, జ్యూరిచ్ లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, పరోక్ష విమర్శలు గుప్పించారు."ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళితే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం

- మిగతా 7లో...

## కవిత కొత్త పార్టీ... రంగంలోకి ప్రశాంత్ కిశోర్!

- కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు
- వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు
- తెలంగాణ జాగృతిని రాజకీయ శక్తిగా మారుస్తానని ప్రకటన
- మైనార్టీలు, బీసీలు, యువతకు తన పార్టీలో చేరాలని ఆహ్వానం



**పెన్ పవర్ డెస్క్:**బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక, తన రాజకీయ భవిష్యత్తుపై కల్వకుంట్ల కవిత పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రయత్నాలను ఆమె ముమ్మరం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) ఆమెకు సహాయం అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది.గత రెండు నెలల వ్యవధిలో ప్రశాంత్ కిశోర్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కవితతో రహస్యంగా సమావేశమయ్యారని సమాచారం. ఇటీవల సంక్రాంతి

- మిగతా 7లో...

# బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

- ఉదయం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్
- జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక
- గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం

**పెన్ పవర్ డెస్క్:**భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.దఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితిన్ నబీన్ ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది.నితిన్ నబీన్ (46) బీహార్ రాష్ట్రానికి చెందినవారు. ఆయనను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత ఏడాది డిసెంబర్‌లో బీజేపీ ప్రకటించింది. ఆయనను

- మిగతా 7లో...



# వైసీపీ అధికారంలోకి రాగానే నారా లోకేశ్‌ను అరెస్ట్ చేస్తాం

- ఎన్టీఆర్ పై చంద్రబాబుకు గౌరవం లేదన్న లక్ష్మీపార్వతి
- ఎన్టీఆర్ కు భారతరత్న ఇప్పించడంలో వెనకడుగు వేస్తున్నారని మండిపాటు
- తమ ప్రభుత్వం రాగానే లోకేశ్ పై ఎంక్వైరీ కమిషన్ వేస్తామని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత లక్ష్మీపార్వతి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోసాలు, వెన్నుపోటు రాజకీయాలు చంద్రబాబుకు కొత్తకాదని, ఇవన్నీ ఆయనకు అలవాటేనని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరుతో రాజకీయాలు చేయడం తప్ప,

- మిగతా 7లో...





## తొలిరోజే వందేభారత్ ట్రైన్‌లో చెత్త..

- ప్రతీ కోచ్ లో డస్ట్ బిన్ ఏర్పాటు.. అయినా సీటు దగ్గరే చెత్త పడేసిన ప్రయాణికులు
- వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఈ తప్పెవరిదంటూ ప్రశ్నించిన ఓ ప్రయాణికుడు
- సివిక్ సెన్స్ లేదంటూ తీవ్రంగా మండిపడుతున్న నెటిజన్లు

**పెన్ పవర్ డెస్క్:** ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి ప్రపంచ స్థాయి సదుపాయాలు కల్పిస్తుంటే వాటిని సరిగ్గా వాడుకోలేకపోతున్నాం.. కనీస బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నాం.. అంటూ రైల్వే ప్రయాణికుడు ఒకరు సోషల్ మీడియాలో వాపోయాడు.

వివరాలు 7లో..

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం




## పేరుకే 24 గంటల ఆసుపత్రి

# డాక్టర్లు గైర్హాజరు

### రోగులకు తప్పని వైద్య కష్టాలు



**కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 19**

మండల కేంద్రమైన కొనకనమిట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు రోజు రోజుకి అస్తవ్యస్తంగా మారుతున్నాయి.పేరుకే 24 గంటల ఆసుపత్రిగా కొనసాగుతున్న ఈ కేంద్రంలో విధులకు హాజరు కాని డాక్టర్ల కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆసుపత్రికి వచ్చే బాధితులకు సరైన వైద్యం అందక డాక్టర్ల అందుబాటులో లేకపోవడంతో సిబ్బందే వైద్య సేవలు అందించాల్సిన పరిస్థితి నెలకొంది.పగటి పూటే డాక్టర్లు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో రోగులకు నాణ్యమైన చికిత్స దక్కడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాంటిది రాత్రి సమయంలో ఏదైనా అత్యవసర ప్రమాదం జరిగితే దిక్కెవరు అంటూ ప్రజానీకం ప్రశ్నిస్తోంది.చిన్న చిన్న అనారోగ్య సమస్యలకే ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం లేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు.దీంతో పేద,మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోంది.డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శలు వినిపిస్తున్నాయి.వైద్య సేవలు అందించాల్సిన ఆసుపత్రే బాధ్యతారాహిత్యానికి ప్రతీకగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కొనకనమిట్ల ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించాలని,డాక్టర్ల హాజరును కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తూ రోగులకు సరైన వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**డాక్టర్ అందుబాటులో లేని విషయం వాస్తవమే**

ఈ విషయంపై పెన్ పవర్ ప్రతినిధి మెడికల్ ఆఫీసర్ సురేఖని వివరణ కోరగా తాను ప్రస్తుతం ట్రైనింగ్?లో ఉన్నానని తెలిపారు.మరో డాక్టర్ అందుబాటులో లేకపోవడం వాస్తవమేనని భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా డాక్టర్ అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకుంటానని మెడికల్ ఆఫీసర్ తెలియచేసారు.

# ఇస్లాంపేటలో తీరిన నీటి ఎద్దడి సమస్య

### పెన్ పవర్ కథనానికి స్పందన

కొత్త మోటర్ ఏర్పాటు చేసి నీటి సరఫరాను





**కొమరోలు పెన్ పవర్ జనవరి 19**

కొమరోలు పట్టణంలోని ఇస్లాంపేటలో గత వారం రోజులుగా నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడి సమస్య ఎట్టకేలకు మంగళవారం పరిష్కారమైంది. కొమరోలు లోని ఇస్లాం పేటలో గుట్ట సమీపంలో గల విద్యుత్ మోటారు ఈనెల 12వ తేదీ మరమ్మతులకు గురికావడంతో, ఇస్లాంపేట తో పాటు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రోడ్డుకు ఇరువైపుల గల వీధులకు నీరు సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లుగా వివరిస్తూ పెన్ పవర్ దినపత్రికలో" కొమరోలు లోని ఇస్లాం పేటలో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడి "అనే శీర్షికతో ఆదివారం వార్త కథనం వెలువడింది. అందుకు స్పందించిన కొమరోలు గ్రామ సచివాలయ కార్యదర్శి ఓ ఆర్ జనార్దన్ రెడ్డి కాలిపోయిన విద్యుత్ మోటారు ను రిపేరు చేయించి మంగళవారం ఉదయం ఏర్పాటు చేశారు. దీంతో ఇస్లాం పేట, తదితర వీధులకు నీటి సరఫరా జరిగింది. గతవారం రోజులుగా నీటి సరఫరా కు నోచుకోక ఇబ్బందులు పడ్డ ప్రజలు ఊరట చెందారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

# అర్జీలకు సత్వర పరిష్కారాన్ని చూపాలి - జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ జనవరి 18**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అందిన అర్జీలకు సత్వర పరిష్కారాన్ని చూపాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఒంగోలు కలెక్టరేట్ లోని హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్, కళావతి లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమం నకు సంబంధించి ఆన్ లైన్ లో వచ్చే అర్జీలను సంబంధిత శాఖల హెచ్.ఓ.డిలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్జీదారులకు నిర్ణీత గడువు లోగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 308 వినతులు రాగా అందులో రెవెన్యూ సంబంధిత అంశాలపై 195 వినతులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## జ్యూరిక్ ఎయిర్ పోర్ట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు జగన్నాధ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 19**

దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు ముందు జ్యూరిక్ ఎయిర్ పోర్ట్ లో దిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్?, మంత్రుల బృందానికి "ఎనచవతీతీచరచవతీతీచ టీడీపీ" గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు ముత్తుముల జగన్నాధ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల..





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 19**

గోపాలునిపల్లె గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన మాజీ జడ్పీటీసీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీ. శే. వీరంరెడ్డి రాఘవ రెడ్డి "దశదిన కర్మ" కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని రాఘవ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. వారితో పాటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి ,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులు అర్పించారు.

## మున్సిపల్ కార్మికుల నిరసన




**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 19**

గిద్దలూరు మున్సిపల్ కార్యాలయం దగ్గర గిద్దలూరు మున్సిపల్ కార్మికులు సోమవారం నిరసన ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం మురళి మాట్లాడుతూ ఒంగోలు మున్సిపాలిటీలో పనిచేస్తున్న టి విజయ అనే కార్మికురాలిపై అక్కడ పనిచేస్తున్న సూపర్వైజర్ ఒక దళిత మహిళ అని చూడకుండా అసభ్య పదజాలంతో దూషించడం సరైంది కాదన్నారు. టి విజయ ఒంగోలు నగర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా పనిచేస్తున్నదని కార్మికుల సమస్యలపై ఉన్నత అధికారులకు రాయబారం నడపడాన్ని ఓర్చుకోలేని కొంతమంది అధికారులు విజయను అక్రమంగా పనిలో నుంచి ఆపడం ఆమెపై కేసు పెట్టడం సరైనది కాదన్నారు. అక్రమంగా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా టీ విజయను పనిలోకి ఆపాడాన్ని నిరసిస్తున్నామని అన్నారు. వెంటనే ఆమెను పనిలోకి తీసుకోవాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి రంగయ్య, ఐ చంటయ్య, వి ఏసుబాబు, పాపయ్య, నారాయణమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**వలేటివారిపాలెం పెన్ పవర్ జనవరి 19**

ప్రభుత్వ పథకాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని వలేటివారిపాలెం పశువైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ చెన్నకేశవులు, పోకూరు పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్ అన్నారు. సోమవారం పోకూరు గ్రామంలో పశు ఆరోపగ్య శిబిరాన్ని డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వలేటివారిపాలెం సహయ సంచాలకులు డాక్టర్ ఇ. చెన్నకేశవులు ప్రారంభించారు. ముందుగా గొర్రెలు, మేకలకు లేగదూడలకు పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుభీమా పథకం ద్వారా గేదలు, గొర్రెలు, మేకలకు ఇన్సూరెన్స్ చెయ్యాలని మేలు జాతి పశువుకు 30 వేల బీమాకు రైతు 288 రూపాయలు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. గేదలకు 15 వేల బీమా జేయుటకు 144 రూపాయలు చెల్లిస్తే మూడు సంవత్సరాల వరకు ఇన్సూరెన్స్ ఉంటుందని వారు చెప్పారు. గొర్రెలు,మేకలకు 6 వేలకు



బీమా చేయుటకు 27 రూపాయలు చొప్పున చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని పశుపోషకులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ




కార్యక్రమంలో పోకూరు వి. వి పాలెం సర్పంచ్ సాదు శ్రీలత, మాజీ ఎంపీటీసీ వలేటి నరసింహం ,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ వలేటి నరసింహ, వలేటి మధు, పోకూరు సొసైటీ ప్రెసిడెంట్ ఘట్టమనేని లక్ష్మి నరసింహం, సోమినేని తిరుమలరావు, నవులూరి రమణయ్య, సన్న జీవాల రైతులు, పశు పోషకులు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా వైఎస్ఆర్సీపీ

*మృతుల కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ చింతలపూడి*

*పంగులూరు, కుందుర్తి గ్రామాల్లో పర్యటన*





**అద్దంకి ఆర్సీ ఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 19**

అద్దంకి నియోజకవర్గ వైఎసచవతీతీచర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ సోమవారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించి, ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. జె.పంగులూరు మండలం, పంగులూరు గ్రామంలోని జగనన్న కాలనీలో కొప్పుల రాజేష్ భౌతికకాయానికి డాక్టర్ చింతలపూడి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే సంతమాగులూరు మండలం, కుందుర్తి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన చింతలపూడి హనుమాయమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ చింతలపూడి వెంట పంగులూరు మండల వైఎసచవతీతీచర్సీపీ కన్వీనర్ రావూరి శ్రీనివాసరావు మరియు ఆయా గ్రామాల స్థానిక వైఎసచవతీతీచర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది హనుమారెడ్డికి ఘన నివాళులు

**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 19**

ప్రముఖ న్యాయవాదిగా జీవితాన్ని కోర్టుకి, ప్రముఖ కవిగా కవిత్వాన్ని హార్ట్ కి అందించిన మహోన్నత వ్యక్తి ప్రకాశంజిల్లా రచయితల సంఘం పూర్వ అధ్యక్షులు భీమనాధం హనుమారెడ్డి అని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. హనుమారెడ్డి 6వ వర్ధంతి కార్యక్రమాన్ని సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి కవులు, రచయితలు, కళాకారులు, ఆయన జూనియర్స్ పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. జాతీయకవి డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు తర్వాత జిల్లా సాహిత్య రంగానికి విశేషమైన కృషిచేసిన వ్యక్తి హనుమారెడ్డి అని పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. ఆయన లేని లోటు ప్రకాశం జిల్లా సాహిత్య రంగంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుందని అన్నారు. ఆ లోటును భర్తీ చేసేందుకు త్వరలోనే జిల్లాలో రచయితల రాష్ట్రస్థాయి మహాసభలు నిర్వహిస్తున్నామని ప్రకటించారు. సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి మాట్లాడుతూ హనుమారెడ్డి జూనియర్స్ ఎంతోమంది



పిపీలుగా, ఏపీపీలుగా, జీపీలుగా, జడ్జిలుగా అనేకమైన ఉన్నత పదవులు నిర్వహిస్తున్నారని అన్నారు. హనుమారెడ్డి న్యాయవాద కార్యాలయం నుంచి ఇంట్రన్ షిప్ పూర్తి చేసుకున్న గోపిరెడ్డి యశ్వంతిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గూడ రవీంద్రారెడ్డి, జి.నాగిరెడ్డి, బి. నాగమల్లేశ్వర్ రెడ్డి, పి. శ్రీనివాసరెడ్డి, మారెడ్డి నరేందర్ రెడ్డి, మాధవి, సునీత, అక్కినేని కళా పరిషత్ అధ్యక్షుడు కళ్ళగుంట కృష్ణయ్య, దూళిపాళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిస్కారానికే ప్రజాదర్బార్

**ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 19**

రాచర్ల మండలంలోని ఎం పిడిఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాచర్ల మండల ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే తెలిపారు . అందులో కొన్ని సమస్యలను అధికారుల సమక్షంలోనే వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,. దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో మండల స్థాయిలో గ్రీవిన్స్ సెల్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు, మండలంలోని ఆరు పంచాయతీల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అలసందలపల్లె గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేత

**కొమరోలు పెన్ పవర్ జనవరి 19**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి లోని అలసందలపల్లి గ్రామానికి ఈనెల 20 వ తేదీ మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. మండలంలో ఆర్డిఎసచవతీతీచస్ పథకము ద్వారా అమలు జరుగుతున్న కొత్త లైన్ల ఏర్పాటులో భాగంగా ఈ నెల 20వ తేదీ



మంగళవారం అలసందలపల్లి గ్రామంలో కొత్త లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఆ కారణంగా ఆ గ్రామానికి ఈనెల 20వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని ఆయన తెలిపారు. కావున ఆ గ్రామానికి చెందిన విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు కోరారు.

## ఏకెవికె ఇంటర్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- కొత్తపట్నం నల్లూరి గార్డెన్స్**

**ఆట పాటలతో ఉత్సాహంగా సాగిన వేడుక**





**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 19**

వారంతా 25 సంవత్సరాల క్రితం ఇంటర్మీడియట్ కలిసి చదువుకున్న విద్యార్థులు. సుదీర్ఘ కాలం తర్వాత ఒక చోటకు చేరుకున్నారు. చదువుకున్న రోజులు గుర్తుకు తెచ్చుకున్నారు. అప్పటిలో చేసిన అల్లరి పనులు నెమరవేసుకున్నారు. 25 సంవత్సరాల క్రితం మదిలో దాచుకున్న జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు. కాలేజ్ డేస్ ను గుర్తుకు తెచ్చుకున్నారు. ఇన్నాళ్ల స్నేహితులను చూసి అందరూ భావోద్వానికి గురైయ్యారు. కొత్తపట్నం పట్టణంలోని నల్లూరి గార్డెన్స్ ఇంటర్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి వేదికైయ్యింది. ఒంగోలులోని ఏకెవికె జూనియర్ కళాశాల 2001 - 2003 ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు కొత్తపట్నంలోని నల్లూరి గార్డెన్స్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. సుమారు 25 సంవత్సరాల తర్వాత ఇంటర్ చదువుకున్న మిత్రులంతా ఒక్కటైయ్యారు. అప్పటి విద్యార్థులు నేడు అనేక వృత్తుల్లో స్థిరపడ్డారు. ఇంటర్ తర్వాత విద్యాభ్యాసం, జీవిత విశేషాలను మిత్రులతో పంచుకున్నారు. అందరూ ఒకచోట కలుసుకోవడంతో కాలేజీ డేస్ ను గుర్తు చేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సాగిన ఈ వేడుకలో మిత్రులంతా ఆట పాటలతో రోజంతా సంతోషంగా గడిపారు. ప్రతీ ఏడాది మనందరం ఇలానే ఒక రోజు కలుకుద్దామని ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు మిత్రుల సూచనలతో నిర్ణయించారు.

## బాలాజీ నగర్‌లో కిల్కారి సేవలు



**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 19**

ఒంగోలు లో ని బాలాజీ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని రీజినల్ కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, డిసిఎం రాజేశ్వరి సందర్శించారు. బాలాజీ నగర్ ఏరియాలో ఉన్న గర్భిణీలు, బాలింతలు ని కలసి కిల్కారి సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. కిల్కారి యొక్క ఉపయోగాలు వివరించారు. కిల్కారి కాల్ నెంబర్ 911600403660 ని గర్భిణీలు, బాలింతలు మొబైల్ ఫోన్ లో సేవ్ చేసుకోవాలని సూచించారు. తిరిగి వినాలి అనుకుంటే 14423 లేక 18005321255 టోల్ ఫ్రీ నంబర్స్ కీ చేసి వినవచ్చని, కిల్కారి కాల్ నెలకు ఒకసారి వాయిస్ ద్వారా తల్లి బిడ్డల సంరక్షణ గురించి చెపుతుంటారన్నారు. ఈ కిల్కారి కాల్ లో గర్భిణీ తీసుకోవలిసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం గురించి, హై రిస్క్ గురించి, బర్త్ ప్లాన్, టీకాలు గురించి, ఫ్యామిలీ ప్లానింగ్ గురించి, రక్తహీనత గురించి చెపుతారు. కిల్కారి కాల్ గర్భిణీ అయినా 4 నెల నుంచి పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు వస్తాయని, ఈ కిల్కారి కాల్ సేవలను ప్రతి గర్భిణీ, బాలింత ఉపయోగించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో డాక్టర్. సాయి తేజ, హెచ్ వి వాణి, ఆశలు పాల్గొన్నారు.

# పవర్ అంటే పెన్ పవర్ దే !!

## నిజాన్ని నిర్భయంగా వెలికి తీయడంలో పెన్ పవర్ ముందుంది..







**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 19**

గిద్దలూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం నాడు పెన్ పవర్ క్యాలెండర్ ను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిజం అనేది కేవలం వార్తల ప్రచారం మాత్రమే కాకుండా, ప్రజల తరపున ప్రశ్నించే శక్తివంతమైన ఆయుధమని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రభుత్వ విధానాలపై నిర్మాణాత్మక విమర్శ చేయడం, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడం జర్నలిస్టుల ముఖ్య బాధ్యత అని "ప్రశ్నించడం మన హక్కు" అనే నినాదంతో ముందుకు సాగుతున్న పెన్ పవర్, నిర్భయంగా నిజాన్ని వెలికితీయడంలో ముందుందన్నారు ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా మీడియా తన పాత్రను మరింత బలోపేతం చేయాలని సమాజంలో అన్యాయాలపై గళమెత్తుతూ, నిజాయితీగల జర్నలిజాన్ని కొనసాగించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అంతేకాకుండా, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, నిజాయితీ, నిబద్ధతతో పనిచేసే జర్నలిస్టులే సమాజ మార్పుకు మార్గదర్శకులన్నారు పెన్ పవర్ దినపత్రిక వివాదాలకు దూరంగా ఏ ఒక్కరికి కొమ్ముకాయక వార్తలను ప్రజలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పెన్ పవర్ రిపోర్టర్ మల్లికార్జునరావు, తిరుమల కన్వెన్షన్ అధినేత శీలం శివారెడ్డి, కొండపేట శ్రీనివాసులు, స్వామి రంగారెడ్డి, విష్ణు, ఆర్టివి రిపోర్టర్ రామకృష్ణారెడ్డి, బిఆర్కే న్యూస్ రిపోర్టర్ షేక్ ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొని జర్నలిజం విలువలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## పోలీసు మీకోసంలో
# 48 ఫిర్యాదులు



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 19**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణ కుమార్, పోలీస్ అధికారులు సోమవారం ఒంగోలు, జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం"(పిజి ఆరచవతీతీచస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 48 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి, వారి ఫిర్యాదుల నేపథ్యాన్ని తెలుసుకొని, వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, కొండేపి సీఐ సోమశేఖర్, సంతమాగులూరు సీఐ టి.వెంకట్రావు, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్పై జనార్దన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన
# నితిన్ నబీన్‌కు శుభాకాంక్షలు



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 19**

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నితిన్ నబిన్ కు గిద్దలూరు బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ శంకర్ అభినందనలు తెలియజేశారు నితిన్ నబిన్ నిబద్ధత కలిగిన నేత అని పార్టీ అభివృద్ధికి ఆయన అంకితభావంతో పనిచేశారని , జాతీయ పార్టీ ఆయనను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎంపిక చేసిందని అన్నారు ఆయన నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని మరోసారి అధికారం పార్టీ చేపట్టేందుకు ఆయన కృషి చేస్తారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు ఆయనకు సంపూర్ణ సహకారం అందించి పార్టీ అభివృద్ధి కి పనిచేయాలని ఆయన కోరారు గిద్దలూరు పట్టణ బిజెపి తరఫున ఆయనను హృదయపూర్వకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

# మా నివాసాల జోలికిరావొద్దు

**- తేళ్ళ విజయ్ కుమార్**

**- మీకోసంలో అంబేద్కర్ నగరవాసులు వినతి**



**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 19**

ఏళ్ల తరబడి నివాసాలు ఉంటున్న మా ఇళ్ల జోలికి రావద్దు అని, మాకు న్యాయం చేయాలని నవ్యాంధ్ర మాదిగ రిజర్వేషన్ పొరాట సమితి ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ నగరవాసులు ప్రకాశం భవనం వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం 'మీకోసం'లో అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి తాళ్లూరి విజయ కుమార్ మాట్లాడుతూ 10వ డివిజన్ ఫరిధిలోని అంబేద్కర్ నగర్లో దాదాపుగా 40 సంవత్సరాల నుంచి అక్కడే నివాసం ఉంటూ కూలి పని చేసుకొని కొన్ని కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. టిఎసచవతీతీచన్ వో – 852వ సర్వే నెంబర్లో గల మధుసుధన్ రావు కొంతమంది 1996వ సంవత్సరం లో రిజిస్ట్రేషన్ ల్యాండ్ కొనుక్కున్నారు. ఇప్పటి వరకు మా నివాసాలు వైపు దారి ఉందని ఏ అధికారిని గాని ఎవరిని గాని అడగలేదు. దళితులమనే అక్కసతో అధికారులతో చేతులు కలిపి మా నివాస భూములు ను ఎలాగైనా లాక్కోవాలని వాళ్లకి దారి కావాలని మమ్ములను మానసిక క్షోభకు, మానసిక వేదనకు మా కుటుంబాలను రోడ్డున పడేయ్య టానికి చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేళ్ళ శ్యాంసన్, సూర్య, బుజ్జి, కోటయ్య, బాధిత మహిళలు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా న్యాయవాది రంగారెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 19**

గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపీ)గా న్యాయవాది ముత్తుముల రంగారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర లీగల్ అఫైర్స్, లెజిస్లేటివ్ ఎఫైర్స్ అండ్ జస్టిస్ ప్రభుత్వ కార్యదర్శి గొట్టపు ప్రతిభాదేవి సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు.



రాచర్ల మండలం అక్కపల్లి గ్రామానికి చెందిన ముత్తుముల రంగారెడ్డి గిద్దలూరు కోర్టులో 2009 నుంచి లా ప్రాక్టీస్? చేస్తున్నారు. ఏజీపీ గా నియమితులైన న్యాయవాది రంగారెడ్డికి పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

# నాగిరెడ్డి పాలెంలో పశు ఆరోగ్య శిబిరం




**పొన్నలూరు పెన్ పవర్ జనవరి 19**

మండలంలోని నాగిరెడ్డిపాలెం లో సోమవారం నాడు పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం నందు 30 గేదెలకు చూడి నిర్ధారణ పరీక్షలు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. అదేవిధంగా 42 దూడలుకు, 1100 గొర్రెలకు నట్టల నివారణ మందు తాపించడం జరిగింది. పశు వైద్యాధికారి శివరామకృష్ణ మాట్లాడుతూ పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతులకు 7% వడ్డి తొ రెండు లక్షల వరకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందని అలాగే పశువులకు ఎదకి వచ్చినపుడు లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగించి 90% ఆడ దూడలు జన్మించే విధంగా కేవలం 150 రూపాయలకే వీర్య నాళికలు అందుబాటులో ఉన్నాయని పశువులకు పశుభీమా పథకం అందుబాటులో ఉన్నాయని వీటిని రైతులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్రపాటి సురేంద్ర, మండల టిడిపి అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు పశుసంవర్ధక సహాయకులు మాల్యాద్రి, నవనీత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జననేత జనార్ధన్ పుట్టినరోజు

**- అట్టహాసంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు జన్మదిన వేడుకలకు సర్వం సిద్ధం**

**- నగరమంతా దామచర్ల ఫ్లెక్సీలతో నింపిన పార్టీ శ్రేణులు**




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 19**

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, జననేత.. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో అత్యంత అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, పార్టీ కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు జన్మదినం సందర్భంగా ఉదయం 11.00 గంటల నుండి ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం వద్ద నాయకులకి, కార్యకర్తల కు శ్రేయోభిలాషులకు ఎమ్మెల్యే దామచర్ల అందుబాటులో వుంటారని తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చే పార్టీ శ్రేణులకు, దామచర్ల కుటుంబ అభిమానులకు పార్టీ కార్యాలయం నందు అందరకీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఒంగోలు శాసనసభ్యులు కార్యాలయం వారు తెలియజేశారు. దామచర్ల జనార్దన్ రావు పుట్టినరోజు పురస్కరించుకొని ఒంగోలు నగరం అంతా ఫ్లెక్సీలతో పార్టీ శ్రేణులు దామచర్ల కుటుంబంలో నింపేశారు ఏ సందు చూసిన ఏ ప్రధాన కూడలి చూసినా దామచర్ల జనార్దన్ రావు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కీర్తిస్తూ అభిమానులు భారీ ఎత్తున ఫ్లెక్సీలను, హోర్డింగులను



ఏర్పాటు చేసి దామచర్ల జనార్దన్ రావు పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# ఉపాధి హామీ పథకానికి తెచ్చిన సవరణ బిల్లు, విబిజి రామ్ జీ నీ రద్దు చేయాలి

**ఇంటింటి ప్రచారంలో సీపీఎం డిమాండ్.**

**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 19**

సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతుల్లోనే కొనసాగించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేయాలని గతంలో సీపీఎం పిలుపునిచ్చింది. గత పిలుపులో భాగంగా మండల కేంద్రమైన గుడ్లూరులో సీపీఎం ఆధ్వర్యంలో బీసీ కాలనీలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి తెచ్చిన సవరణలతో పాటు వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ పథకం వల్ల పేదలు పని హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పథకాన్ని రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించారు. తెచ్చిన కొత్త చట్టం విబిజి రాంజీని రద్దుచేసి పాత చట్టాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. బడ్జెట్లో 2.50 లక్షల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని, 200 రోజులు పని కల్పించాలని, 600 రూపాయలు రోజు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దామా కృష్ణయ్య, ఎం.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.సుభాను, రైతు నాయకులు, శ్రీనివాసరెడ్డి, ఉపాధి హామీ పథకం కూలీలు, ఎం.జ్యోతి, రాములు, వెంకటేశ్వరమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# యోగివేమనకు జిల్లా ఎస్పీ నివాళులు



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 19**

తెలుగు సాహిత్య, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు యోగివేమన అని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు కొనియాడారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సమాజంలోని మూఢాచారాల నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త యోగివేమన అని, అత్యంత సరళమైన భాషలో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా నీతి, ధర్మాలను బోధించిన మహనీయుడు వేమన అని అన్నారు. ఆయన సూక్తులు సమాజ మార్పుకు నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తాయని కొనియాడారు. మానవ జీవితానికి సంబంధించిన అనేక నిత్యసత్యాలను తనదైన శైలిలో తేటతెలుగు పదాలతో రచించి, తెలుగువారి హృదయాల్లో చిరస్మరణీయునిగా నిలిచిన ప్రజాకవి యోగివేమన అని తెలిపారు. సమాజంలోని కుల, మత వ్యత్యాసాలు, మూఢనమ్మకాలు, దురాచారాలను వ్యతిరేకించి సమాజానికి నీతి బోధించిన మహనీయుడు వేమన అని అన్నారు.వేమన పద్యాల్లోని జీవిత సత్యాలు నేటి కాలానికి ఎంతో అవసరమని, వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

-------

43

రైతు నేత అప్పారావు వెంటనే విడుదల చేయాలి.

**పెన్ పవర్, పామూరు, జనవరి 19.**

రైతు ఉద్యమ నేత అప్పలరావును వెంటనే వీడియోలు చేయాలని కోరుతూ సోమవారం పప్పు ఎంకపురం మీటింగ్ హాల్లో కోడిపత్రి ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ



ప్రజా ఉద్యమకారుడు, అప్పారావు ను పీడీ యాక్ట్ కింద అరెస్టు చేసి జైల్లో ఉంచిన ప్రజా ఉద్యమాలు అణచలేరని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ అన్నారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ అప్పల రావు ను జైలు నుంచి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భూములను అప్పనంగా కార్పొరేట్లకు అప్పజెప్పడం వ్యతిరేకించడమే రైతు ఐక్యపరిచి ఉద్యమాలు నిర్వహిస్తున్న ఆ రైతు నేతను అక్రమంగా పీడీ యాక్ట్ ను ఉపయోగించి జైలు పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన రైతు ఉద్యమాలు ఆప లేరని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని అప్పారావు వెంటనే విడుదల చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొమ్మల పాటి మాల్యాద్రి మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, వై వి నారాయణ, షేక్ మహాపీర, షేక్ అల్లాబక్ష ,సి హెచ్ వెంకటేశ్వర్లు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలి

**- ట్రాఫిక్ సిఐ ఎస్. జగదీష్**





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 19**

మోటార్ వెహికల్ చట్ట ప్రకారం ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని యూనిఫామ్ ధరించకుండా ఆటో నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఒంగోలు నగర ట్రాఫిక్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. జగదీష్ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ వాహన తనిఖీలలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా 40 మంది ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించకుండానే ఆటోలు నడుపుతున్నట్లు గుర్తించి వారిని ఆటోలతో సహా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మోటార్ వెహికల్ నిబంధనల మేరకు ఆటోచోదకులు ఆటోలు నడపాలని అలా కాకుండా ఇష్టానుసారం రోడ్డు మీద ఆటోలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 40 మంది ఆటో డ్రైవర్లకు జరిమానా విధించారు.

# ఇంటర్ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 19**

ఇంటర్మీడియట్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. ఈనెల 27వ తేదీ నుంచి ప్రాక్టికల్ పరీక్షలు, ఫిబ్రవరి 23వ తేదీ నుంచి పబ్లిక్ ఎగ్జామ్స్ ప్రారంభం కానున్నందున అధికారులతో ఆయన సోమవారం ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలు, జిల్లాలోని పరిస్థితిని ఆరచవతీతీచఓ ఆంజనేయులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వేల మది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ పరీక్షల నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, సిట్టింగ్ స్క్వాడ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలని ఆయన చెప్పారు. ప్రశ్న పత్రాలు, ఆన్సర్ షీట్స్ తరలింపు సమయంలో బందోబస్తు, పరీక్షల సమయంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా రవాణా సౌకర్యం, పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, వైద్య శిబిరం ఏర్పాటు, పారిశుద్ధ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాక్టికల్స్ పరీక్షల దృష్ట్యా ఆయా కేంద్రాల పరిధిలోని తహసీల్దారులు, ఎస్సైలు మంగళవారం నుంచే వాటిని తనిఖీ చేసి మౌలిక సదుపాయాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా నివృతి చేసేందుకు ఆరచవతీతీచఓ కార్యాలయంలో మంగళవారం నుంచే ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేసేలా కమాండ్





కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, 08592 – 281275 మరియు 9502023072 నంబర్లతో కమాండ్ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని ఆర్.ఐ.ఓ. తెలిపారు.

**జిల్లాలో పరీక్షల నిర్వహణ ఇలా...**

ప్రకాశం, మార్కాపురం జిల్లాలను ఉమ్మడిగానే పరిగణనలోకి తీసుకొని ఈ పరీక్షలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 27వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు జరుగుతాయి. జనరల్ ప్రాక్టికల్స్ కోసం 99 సెంటర్లు, ఒకేషనల్ ప్రాక్టికల్స్ కోసం 34 సెంటర్లను ఏర్పాటు చేశారు. ప్రాక్టికల్స్ పరీక్షలు నాన్ – జంబ్లింగ్ విధానంలో జరుగుతాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రాక్టికల్స్ ఉంటాయి. ఒకేషనల్ ప్రాక్టికల్స్ కోసం మొదటి సంవత్సరం 1939 మంది, రెండవ సంవత్సరం 1665 మంది హాజరవుతారు. జనరల్ ప్రాక్టికల్స్ విభాగంలో మొదటి ఏడాది ఏమీ ఉండవని, రెండవ ఏడాది 9956 మంది హాజరవుతారని అధికారులు తెలిపారు. మొత్తంగా ప్రాక్టికల్స్ పరీక్షలకు 13,560 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పబ్లిక్ పరీక్షల కోసం 67 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. మొదటి సంవత్సరం పరీక్షలకు జనరల్ కేటగిరీలో 18,712 మంది, ఒకేషనల్ కేటగిరీలో 1770 మంది హాజరవుతారు. రెండవ సంవత్సరం పరీక్షలకు జనరల్ కేటగిరీలో 20,735 మంది, ఒకేషనల్ కేటగిరీలో 1539 మంది హాజరవుతారు. మొత్తంగా పబ్లిక్ పరీక్షలను 42,756 మంది విద్యార్థులు రాస్తారు. ఈ దృష్ట్యా పరీక్షల నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డీఈవో రేణుక, ఆర్టీసీ సూపరింటెండెంట్ ఫణి కుమార్, ఏపీ సీపీడీసీఎల్ ఎస్ ఈ కట్టా వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి. రమణ కుమార్, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ఆద్యుడు ఎన్టీఆర్.. భావితరాల కోసమే చంద్రబాబు పోరాటం

**18 నెలల్లో అద్దంకిలో రూ.90 కోట్లతో రోడ్ల నిర్మాణం**

**రాబోయే 30 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి**

**త్వరలో విండ్, సోలార్ ఎనర్జీ పరిశ్రమల హబ్**

**రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**







**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్ జనవరి 19:**

దేశంలో ప్రస్తుతం అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఆద్యుడు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు అని, భావితరాల భవిష్యత్తు కోసమే ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం పోరాడుతున్నారని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సోమవారం అద్దంకి నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి.. కొప్పరం, పత్తేపురం గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం కొప్పరంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**పేదవాడి ఆకలి తీర్చిన మహనీయుడు**

మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. పేదవాడు కూడా కడుపు నిండా అన్నం తినాలనే ఆలోచనతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు వంటి విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఎన్టీఆర్ బాటలోనే నేడు అనేక రాష్ట్రాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పార్టీ పెడితే, తెలుగు వారి కీర్తిని చంద్రబాబు ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు.

**యువతకు స్థానికంగానే ఉపాధి**

ఉద్యోగాల కోసం మన యువత బెంగళూరు, హైదరాబాద్ వలస వెళ్లే పరిస్థితి పోవాలని, రాష్ట్రంలోనే పరిశ్రమలు రావాలనే తపనతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా అద్దంకి నియోజకవర్గంలోని గుడిపాడు, కుందర్తి గ్రామాల పరిధిలో రైతుల సహకారంతో 1000 ఎకరాల్లో 'విండ్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్' మరియు సోలార్ ప్యానెల్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇవి పూర్తయితే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు.

**మౌలిక వసతుల కల్పనలో వేగం**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలోనే అద్దంకి నియోజకవర్గంలో రూ.90 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టామని మంత్రి వివరించారు. రాబోయే 30 ఏళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 100కు పైగా గ్రామాల్లో కొత్త విద్యుత్ స్తంభాలు, 7 సబ్ స్టేషన్ల నిర్మాణం, రూ.10 కోట్లతో 30 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిలిపివేసిన లక్షన్నర వితంతు పింఛన్లను తాము మంజూరు చేశామన్నారు. గ్రామాల్లో గ్రూపులు లేకుండా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా శిశువులకు టీకాలు అందించాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు**






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జనవరి 19**

ప్రకాశం జిల్లాలోని వైద్యాధికారులు కు వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ మీద ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఒంగోలులోని రిమ్స్ హాస్పిటల్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ మీద అదేవిధంగా అన్ని వ్యాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ మీద వైద్యాధికారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి శిశువుకు ఒక్క వ్యాక్సిన్ అందేవిధంగా చూడాలని సూచించారు. వ్యాక్సిన్ వేసిన తరువాత ఏఎనచవతీతీచం లు ట్యాబ్ నందు ఆర్సిహెచ్ పోర్టల్ లో వ్యాధి నిరోధక టీకాలను కచ్చితంగా అప్లోడ్ చేయాలని వివరించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ఇచ్చినటువంటి ఎంసీపీ కార్డుల యందు వ్యాధి నిరోధక టీకాల వివరములను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి బుధవారము, శనివారం జరుగు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ముందుగా ప్రజలకు వారి శిశువులకు టీకాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కమల, యన్ సి డి నోడల్ అధికారి డాక్టర్ భాగీరథి పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం.**



**పెన్‌పవర్, పామూరు, జనవరి 19**

ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం,సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేను న్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు,చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మం దలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో గుంజేడు దేవాలయ అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పామూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-07విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా 19 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహధర్మచరి నిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలుతలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థులప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు గుంజేడు దేవాలయ ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వకవి యోగి వేమనకు జిల్లా కలెక్టర్ ఘన నివాళులు

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 19**

సోమవారం ఒంగోలు కలెక్టరేట్లోని పిజిఆరచవతీతీచస్ హాల్లో విశ్వకవి యోగి వేమన జయంతిని పురస్కరించుకుని యోగి వేమన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

-డీఎస్పీ బాల సుబ్రహ్మణ్యం -టిడ్కో గృహాలపై పోలీసుల కాడన్ సెర్చ్

-గృహాలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు

-అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్న పోలీసులు







**కందుకూరు పెన్ పవర్, జనవరి 19**

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. సోమవారం ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో కందుకూరు బాల సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో కందుకూరు సిఐ షేక్ అన్వర్ బాషా, గుడ్లురు సిఐ మంగారావు ల ఆధ్వర్యంలో పట్టణంలోని టీడ్కో గృహ సముదాయంలో సుమారు 80 మంది పోలీస్ లతో 5 సోదా బృందాలను, మరో 6 కటాఫ్ బృందాలను ఏర్పాటు చేసి సుమారు 443 గృహాలను విస్తృతంగా తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తులని తనిఖీ చేసి వారి వద్ద నుండి సరైన పత్రాలు చూపించని 91 ద్విచక్రవాహనాలను, 2 ఆటోలను, 2 కార్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి గృహ సముదాయంలోని ప్రజలతో మత్తు పదార్ధాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలా గురించి డీఎస్పీ బాలసుబ్రమణ్యం, సిఐ అన్వర్ బాషా చైతన్య పరిచారు. తదుపరి మత్తు పదార్ధాల వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వాదీనం చేసుకున్న వాహనాల పత్రాలను పరిశీలించి సవ్యంగా ఉన్న వాహనాలను యజమానులకి తిరిగి అప్పగించారు. సరైన వాహన పత్రాలు లేని వాహనదారులకి జరిమానా విధించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు టౌన్, కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లురు, వలెటివారిపాలెం, లింగసముద్రం, కొండపి, పొన్నలూరు, మర్రిపూడి పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సబ్ డివిజన్ లోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో నక్షా సర్వే బృందం పర్యటన





**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 19**

ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో సోమవారం నక్షా సర్వే కార్యక్రమం పురోగతిని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ముందుగా, నక్షా కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ సాధించిన పురోగతిని కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కేంద్ర బృందానికి సవివరంగా వివరించారు. తదనంతరం, కేంద్ర బృందం మారుతి నగర్, ఎన్జీఓ కాలనీ, కొనిజేడు బస్ స్టాండ్ సచివాలయాల పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి, నక్షా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఫారం-14, గ్రౌండ్ ట్రూతింగ్, వెక్టరైజేషన్ ప్రక్రియలను పరిశీలించి పూర్తి స్థాయి సంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ సర్వేను విజయవంతంగా పూర్తిచేసి నివేదిక సమర్పించినందుకు గాను, ఒంగోలు నగర పాలక సంస్థకు రూ. 50 కోట్ల నిధులు మంజూరు కానున్నట్లు కేంద్ర బృందం తెలియజేసింది. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలందరూ నక్షా సర్వే కార్యక్రమంలో పాల్గొంటున్న బృందాలకు పూర్తి సహకారం అందించి, వారు కోరిన అవసరమైన పత్రాలను సమర్పించి, నగర సమగ్ర అభివృద్ధికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో కేంద్ర బృంద అధికారులైన నక్ష ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ బ్రిజేష్ సక్లాని, డాక్టర్ మండ్వీ మిశ్రా,తో పాటు రాష్ట్ర పిఎంయు టీం హెడ్ శ్రీనివాసరావు, అనిత, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కే. వెంకటేశ్వరరావు, పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ సుధాకర్ రావు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి బాబురావు, పట్టణ ప్రణాళిక విభాగం సూపర్వైజర్ రసూల్, డబ్ల్యూ పి ఆర్ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అప్రజాస్వామ్య విధానాలపై సిపిఎం పోస్టర్ ఆవిష్కరణ

**అమలాపురం, పెన్ పవర్, జనవరి 19**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని పాలకులు అనుసరిస్తున్న అప్రజాస్వామ్య, కార్మిక-రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడ పత్రికలను (పోస్టర్లను) ఈరోజు గొల్లగూడెం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వివిధ అంశాలపై ప్రభుత్వాల తీరును తీవ్రంగా ఖండించారు.

**1.వెనిజులా అధ్యక్షుడు మదురో అరెస్టు కుట్రలపై నిరసన**

సామ్రాజ్యవాద అమెరికా వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అక్రమంగా నిర్బంధ కుట్రలను వెంకటేశ్వరరావు తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ఒక దేశ సార్వభౌమాధికారంపై జరుగుతున్న దాడి అని ఆయన అన్నారు

**2. రైతు నాయకుడు అప్పలరాజుపై పీడీ యాక్ట్ రద్దు చేయాలి**

అనకాపల్లి జిల్లాలో రైతుల పక్షాన పోరాడుతున్న ప్రముఖ రైతు నాయకుడు అప్పలరాజుపై అక్రమంగా పీడీ యాక్ట్ నమోదు చేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, ప్రశ్నించే గొంతులను అణచివేయడం తగదని, వెంటనే ఆ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

**3. ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం - వి.బి.జి రాంజీ చట్టంపై ఆగ్రహం**

గ్రామీణ పేదల జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ఈ చట్టం స్థానంలో కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా వి.బి.జి రాంజీ గా మార్పులు తీసుకురావడం పేద ప్రజల కడుపు కొట్టడమేనని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టం చేయాల్సింది పోయి, దానిని కనుమరుగు చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ అప్రజాస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, ప్రజలందరూ ఈ పోరాటంలో కలిసి రావాలని కారెం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జి. దుర్గా ప్రసాద్, ఎన్ బలరాం, టి.నాగ వరలక్ష్మి, జిల్లా నాయకులు సఖి సూర్యనారాయణ, ఎం సతీష్, బల్ల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్

-ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -లింగసముద్రంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

-ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

-లింగసముద్రంలో వచ్చే ఏడాది ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తా





**కందుకూరు పెన్ పవర్, జనవరి 19**

రాష్ట్రంలో సంక్షేమ పథకాలను మొట్టమొదటగా ప్రవేశపెట్టినది అన్న ఎన్టీఆర్ అని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని లింగసముద్రంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో రైతులను పీడించుకుతిన్న మునుసుబు, కరణాలు, పటేల్ పట్వారి వ్యవస్థలను ఎన్టీఆర్ రద్దు చేశారని పేర్కొన్నారు. అలాగే పింఛన్లు పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆయనదేనన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎన్నో తప్పులు చేసిందని, ఆ దాని కారణంగా లింగసముద్రం మండలంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏడాదిలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఒక రైతుకు కూడా అన్యాయం జరగనివ్వకుండా చూస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. త్వరలో బీపీసీఎల్ భూమి పూజ కార్యక్రమం జరగబోతుందని, కందుకూరు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని చెప్పారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రతి ఏడాదిలింగ సముద్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి భారీ అన్నదానం చేయటం పట్ల స్థానిక నేతలను ఎమ్మెల్యే అభినందించారు. వచ్చే ఏడాదికల్లా లింగసముద్రంలో ఎన్టీఆర్ కొత్త విగ్రహాన్ని ప్రతిష్టిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే భలేటివారిపాలెం నుంచి లింగసముద్రం వరకు డబల్ రోడ్డు పనులు త్వరలో మొదలు కాబోతున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. సభానంతరం అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరావు స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు స్థానిక నేతలు స్వచ్ఛందంగా విరాళాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయకులు గొర్రెపాటి సాంబయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, అడపా రంగయ్య, నరసయ్య రాజవరం మాలకొండయ్య గూడూరు కల్పన, షేక్ నాయబ్ రసూల్, సయ్యద్ రఫీ, సోంపల్లి మనోహర్, ఉప్పుటూరి రమణయ్య, అంగులూరి కొండయ్య, అర్ధాకుల పెద్ద సత్యం కిలారి కొండయ్య కిలారి రమణయ్య బొల్లినేని రమణయ్య, మద్దెల రామారావు మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు ఎన్టీఆర్ అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనివేటి మండప నిర్మాణానికి విరాళాలు





**కందుకూరు పెన్ పవర్, జనవరి 19**

కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ అనివేటి మండప నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు తాము విరాళాలు అందజేస్తున్నారు. శుక్రవారం అమ్మవారి పారువేట సందర్భంగా ధనికుల బ్రహ్మారావు ధర్మపత్ని వాసంతి రూ. 5,116, విజయవాడకు చెందిన తోట శ్రీనివాసరావు, ధర్మపత్ని తోట శ్రీదేవి రూ. 25,116, కందుకూరుకు చెందిన అవ్వారు శేషమ్మ రూ. 1116 విరాళాలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు, మంచిరాజు మురళీమోహన్లకు అందజేశారు. అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన భక్తులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వారు ఆకాంక్షించారు.

# ముస్లింల మనసు గెలుచుకున్న ఎమ్మెల్యే ఇంటూరి

-20 ఏళ్ల తర్వాత ఖబరస్థాన్ కు మోక్షం -విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి

-నాడు చిట్టడివి - నేడు క్లీన్ -హర్షం వ్యక్తం చేస్తున్న ముస్లిం కుటుంబాలు



**కందుకూరు పెన్ పవర్, జనవరి 19**

20 సంవత్సరాలుగా చిట్టడవిలాగా తయారైన ఖబరస్తాన్ కు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మోక్షం కలిగించి పరిశుభ్రమైన స్థలంగా మార్చడంతో ముస్లింల మనసును గెలుచుకున్నారు. ఎవరైనా ఒక ప్రాంత సమస్యపై ఫిర్యాదు చేస్తే వెంటనే ఎమ్మెల్యే ఇంటూరి స్పందిస్తున్నట్లు తెలిపారు. అధికారుల చేత పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నారు. కందుకూరు పట్టణంలోని 6 వ వార్డులో ముస్లిం సోదరులు అంత్యక్రియలు నిర్వహించుకునే ఖబరస్థాన్ మొత్తం పిచ్చి చెట్లతో నిండిపోయి, చిట్టడివిలాగా ఉన్న కారణంగా... అంత్యక్రియలకు అనేక ఇబ్బందులు ఎదురవుతుండేవి. కనీసం లోపలికి నడిచి వెళ్లే దారి కూడా సక్రమంగా లేని పరిస్థితి. ఈ నేపథ్యంలో వారం క్రితం ఖబ్రస్తాన్ కమిటీ సభ్యులు 6వ వార్డు ముస్లిం నేతలు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని కలిసి ఖబరస్థాన్ దుస్థితిని ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. 20 సంవత్సరాల నుంచి తాము ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వివరించారు. ముస్లిం సోదరుల వినతిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , ఖబరస్తాన్ ను వెంటనే బాగు చేయించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదే రోజు జేసీబీ పని మొదలుపెట్టింది. వారంలోపే ఆ ప్రదేశం అంతా పరిశుభ్రంగా మారింది. ఎమ్మెల్యే చొరవకు, ఆయన వేగంగా స్పందిస్తున్న తీరుకు ఖబరస్తాన్ పని ప్రత్యక్ష సాక్ష్యం అని టిడిపి నాయకులు పేర్కొంటున్నారు. ఆ అల్లాహ్ ఎమ్మెల్యే నాగేశ్వరరావు ను చల్లగా చూడాలి అని ముస్లిం లు నిండు మనసుతో దీవిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఖబ్రస్తాన్ కమిటీ, ఎండిఓ కమిటీ సభ్యులు షేక్ అబ్దుల్ హమీద్, షేక్ ముస్తఫా,సయ్యద్ అహ్మద్ షేక్ సందాని, షేక్ సలీం, నసీర్ మౌలానా, సయ్యద్ ఆరిఫ్ ఉద్దీన్ టిడిపి ముస్లిం నాయకులు సయ్యద్ అహ్మతుల్లా, షేక్ మున్న, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్ సయ్యద్ అహ్మద్ బాషా, సయ్యద్ నసిర్, షేక్ బాషా, షేక్ గౌస్ బాషా, షేక్ ఫాజిల్, షేక్ నాయబ్ రసూల్, షేక్ రెహమాన్ పాల్గొన్నారు.



# పాఠశాలకు కుర్చీలు బహుకరణ

**వలేటివారిపాలెం పెన్ పవర్, జనవరి 19**

మండలంలోని నలదలపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పోకూరు గ్రామానికి చెందిన ఇంటూరి కృష్ణ పదివేల రూపాయల విలువ చేసి పది కుర్చీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరకాయల మాధవరావుకు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ పాఠశాల వారు అడిగిన వెంటనే మంచి మనసుతో పది కుర్చీలను బహుకరించిన కృష్ణకు పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# పొట్టి ఫార్మాట్‌పై ఫోకస్: ఇండియా, న్యూజిలాండ్ టీ20 సిరీస్.. షెడ్యూల్, స్క్వాడ్ వివరాలు ఇవే!




**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ పై వన్డే ఫార్మాట్‌లో ఇండియా స్వదేశంలో తొలిసారి సిరీస్ ఓడిపోయింది. డారిల్ మిచెల్ (131 బాల్స్‌లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 137) , గ్లెన్ ఫిలిప్స్ (88 బాల్స్‌లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 106) అద్భుత సెంచరీలకు తోడు బౌలర్లూ రాణించడంతో హోల్కర్ స్టేడియంలో ఆదివారం (జనవరి 18) జరిగిన మూడో వన్డేలో కివీస్ 41 రన్స్ తేడాతో ఇండియాను ఓడించింది. ఫలితంగా సిరీస్‌ను 21తో సొంతం చేసుకుంది. తొలి వన్డేలో ఇండియా గెలిస్తే.. రెండు మూడు వన్డేల్లో న్యూజిలాండ్ జయభేరి మోగించింది. వన్డే సిరీస్ ముగియడంతో ఇప్పుడు ఫ్యాన్స్ అందరూ టీ20 సిరీస్ చూడాలని ఆతృత్తగా కనిపిస్తున్నారు. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా ఇండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య తొలి టీ20 బుధవారం (జనవరి 21) జరగనుంది. వరల్డ్ కప్ ముందు ఇరు జట్లకు ఇదే ఇరు జట్లకు చివరి సిరీస్. జనవరి 21 నుంచి జనవరి 31 వరకు ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ జరగనుంది. ఇండియాకు సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీ చేయనున్నాడు. మరోవైపు న్యూజిలాండ్ జట్టును మిచెల్ సాంట్నర్ లీడ్ చేయనున్నాడు. ఇండియాపై సిరీస్ గెలుచుకున్న కివీస్ ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. మరోవైపు టీ20 ల్లో తిరుగులేకుండా దూసుకెళ్తున్న టీమిండియా సిరీస్ నెగ్గుతామనే ధీమాగా కనిపిస్తోంది. ఈ సిరీస్ షెడ్యూల్, రెండు జట్ల స్క్వాడ్ వివరాలు ఇప్పుడు చూద్దాం..

**ఇండియా, న్యూజిలాండ్ టీ20 షెడ్యూల్:**

బుధవారం (జనవరి 21): తొలి టీ20: విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం, నాగ్‌పూర్

శుక్రవారం (జనవరి 23): రెండో టీ20: షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియం, రాయ్‌పూర్

ఆదివారం (జనవరి 25): మూడో టీ20: బర్సపారా క్రికెట్ స్టేడియం, గౌహతి

బుధవరం (జనవరి 28): నాలుగో టీ 20:వైఎస్ రాజశేఖర రెడ్డి ACA`VDCA క్రికెట్ స్టేడియం, విశాఖపట్నం

శనివారం (జనవరి 31): ఐదో టీ20: గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం, తిరువనంతపురం

**ఇండియా స్క్వాడ్:**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్ (తొలి మూడు టీ20లు), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, ఇషాన్ కిషాన్

**న్యూజిలాండ్ స్క్వాడ్:**

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, జాక్ ఫౌల్క్స్, మాట్ హెన్రీ, కైల్ జామిసన్, బెవాన్ జాకబ్స్, డారిల్ మిచెల్, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రాచిన్ రవీంద్ర, టిమ్ రాబిన్సన్, ఇష్ సోధి

# ఆరు నెలలు ఆగాల్సిందే: రోహిత్, కోహ్లీ కనిపించేది అప్పుడే.. టీమిండియా నెక్స్ట్ వన్డే షెడ్యూల్ ఇదే




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ప్లేయర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మళ్ళీ ఎప్పుడు అంతర్జాతీయ క్రికెట్ లో కనిపిస్తారో అని ఫ్యాన్స్ ఎదురు చూపులు చూస్తున్నారు. రోకో జోడీ సూపర్ ఫామ్ లో ఉండడంతో వీరి ఆటను చూడడానికి ఫ్యాన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ ఒకటే ఫార్మాట్ ఆడడంతో వన్డే షెడ్యూల్ పై ఎదురు చూడాల్సిన పరిస్థితి. తాజాగా న్యూజిలాండ్ తో జరిగిన సిరీస్ ను ఇండియా 1-2 తేడాతో ఓడిపోయింది. ఆదివారం (జనవరి 18) ఇండోర్ వేదికగా హోల్కర్ క్రికెట్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో 41 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. కివీస్ తో సిరీస్ ముగిశాక ఇండియా తర్వాత వన్డే షెడ్యూల్ ఏంటో ఫ్యాన్స్ తెలుసుకోవడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇండియా తర్వాత వన్డే షెడ్యూల్ జూలై లో ఇంగ్లాండ్ తో ఆడాల్సి ఉంది. భారత క్రికెట్ జట్టు 2026లో వైట్-బాల్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో టూర్ కు వెళ్లనుంది. ఇందులో భాగంగా మొత్తం 8 మ్యాచ్ లు ఆడనుంది. మొదట 5 టీ20 మ్యాచ్ లు ఆ తర్వాత 3 వన్డేలు జరగనున్నాయి. జూలై 14 నుంచి 19 మధ్య వన్డే సిరీస్ జరుగుతుంది. మూడు వన్డేలు బర్మింగ్‌హామ్, కార్డిఫ్, లండన్‌లో జరుగుతాయి. జూలై 4, జూలై 7, జూలై 9, జూలై 11 న వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు టీ 20 మ్యాచ్ లు జరుగుతాయి. మాంచెస్టర్, నాటింగ్ హోమ్, బ్రిస్టల్, సౌతాంప్టన్ వేదికలుగా ఈ మ్యాచ్ లు జరుగుతాయి.

ప్రస్తుతం ఇండియా న్యూజిలాండ్ తో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ఆడడానికి సిద్ధంగా ఉంది. ఆ తర్వాత ఫిబ్రవరి లో టీ20 వరల్డ్ కప్ జరగుతుంది. మార్చ్ నుంచి మే వరకు ఐపీఎల్ లో ప్లేయర్స్ బిజీ కానున్నారు. ఐపీఎల్ తర్వాత 2026 జూన్ లో ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ఉన్నట్టు చర్చలు నడుస్తున్నాయి. అయితే వీటి గురించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. జూలై లో ఇంగ్లాండ్ తో ఇండియా తమ తదుపరి సిరీస్ ఆడడం ఖాయంగా మారింది. అంటే కోహ్లీ, రోహిత్ ను చూడడానికి మరో 6 నెలల పాటు ఆగాల్సిందే.

ఇటీవలే న్యూజిలాండ్ తో ముగిసిన వన్డే సిరీస్ లో రోహిత్ శర్మ పెద్దగా ఆకట్టులేకపోయాడు. మూడు మ్యాచ్ ల్లో వరుసగా 26, 24, 11 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అదే సమయంలో కోహ్లీ మాత్రం అద్భుతంగా రాణించాడు. సిరీస్ తొలి మ్యాచ్ లో కోహ్లీ 91 బంతుల్లో 93 పరుగులు చేశాడు. రెండో మ్యాచ్‌లో 29 బంతుల్లో 23 పరుగులకు ఔటయ్యాడు. ఆదివారం (జనవరి 18) ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరిగిన చివరి వన్డేలో 108 బంతుల్లో 124 పరుగులు చేశాడు. ఓవరాల్ గా మూడు మ్యాచ్ ల్లో 80 యావరేజ్ తో 240 పరుగులు చేశాడు.

**ఇండియా, ఇంగ్లాండ్ 2026 వన్డే, టీ20 షెడ్యూల్:**

జూలై 14: మొదటి వన్డే - ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్, సాయంత్రం 5:30

జూలై 16: రెండవ వన్డే - సోఫియా గార్డెన్స్, కార్డిఫ్, సాయంత్రం 5:30

జూలై 19: మూడవ వన్డే - లార్డ్స్, లండన్, మధ్యాహ్నం 3:30

**టీ20 సిరీస్ షెడ్యూల్:**

జూలై 1: మొదటి టీ20 బ్యాంక్స్ హోమ్స్ రివర్‌సైడ్, దర్హామ్, రాత్రి 11 గంటలకు

జూలై 4: 2వ టీ20 - ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్, రాత్రి 7 గంటలకు

జూలై 7: 3వ టీ20 ట్రెంట్ బ్రిడ్జ్, నాటింగ్‌హామ్, రాత్రి 11 గంటలకు

జూలై 9: 4వ టీ20 - సీట్ యునిక్ స్టేడియం, బ్రిస్టల్, రాత్రి 11 గంటలు

జూలై 11: 5వ టీ20 యుటిలిటా బౌల్, సౌతాంప్టన్, రాత్రి 11 గంటలు

# ఇండియా, ఆస్ట్రేలియా కాదు.. వరల్డ్ కప్ గెలిచేది ఆ జట్టే: దిగ్గజ క్రికెటర్ జోస్యం






**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ ను భారత్, శ్రీలంకలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నమెంట్ లో భాగంగా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాకిస్తాన్- నెదర్లాండ్ మధ్య జరగుతుంది. వరల్డ్ కప్ కు కేవలం 20 రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికే టీమిండియాతో పాటు దాదాపు అన్ని జట్లు వరల్డ్ కప్ కు తమ స్క్వాడ్ ను ప్రకటించేశాయి. వరల్డ్ కప్ చరిత్రలో తొలిసారి 20 జట్లు పోటీ పడుతుండడంతో ఈ మెగా టోర్నీకి భారీ హైప్ నెలకొంది. ఇండియా, ఆస్ట్రేలియా జట్లు ఈ మెగా టోర్నీలో ఫేవరేట్ గా బరిలోకి దిగుతున్నాయి. 2026 టీ20 వరల్డ్ కప్ ఇండియా లేదా ఆస్ట్రేలియా లేదా ఇంగ్లాండ్ గెలుచుకుంటుందని భావిస్తుంటే ఇంగ్లాండ్ దిగ్గజ క్రికెటర్ మైకేల్ వాన్ జోస్యం ప్రస్తుతం వైరల్ అవుతోంది. టీ20 వరల్డ్ కప్ ముందు మైకేల్ వాన్ మాట్లాడుతూ వరల్డ్ కప్ గెలిచే జట్టును చెప్పి కొంచెం ఆశ్చర్యానికి గురి చేశాడు. తాజాగా టీమిండియాకు షాక్ ఇచ్చి వన్డే సిరీస్ ను 2-1 తేడాతో గెలుచుకున్న న్యూజిలాండ్ జట్టు వరల్డ్ కప్ గెలవగలదని వాన్ అభిప్రాయపడ్డాడు. వాన్ ఎక్స్ లో ఇలా రాసుకొచ్చాడు. "న్యూజిలాండ్ టీ20 వరల్డ్ కప్ గెలవొచ్చు. ఆ జట్టులో ఎప్పుడూ బలమైన ప్లేయర్స్ ఉంటారు. ఈ సారి వరల్డ్ కప్ కొడుతుంది". అని వాన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు. ఈ సారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

**మహిరా శర్మ: యూత్‌ఫుల్ ఆకర్షణ, పెరుగుతున్న స్టార్‌డమ్**



# 100 కోట్లు.. బాలయ్య, నాగ్ నెక్స్ట్ ప్లాన్స్ తో సాధ్యమేనా?



టాలీవుడ్ సీనియర్ హీరోలు నందమూరి బాలకృష్ణ, కింగ్ నాగార్జున ఇప్పుడు తమ అప్ కమింగ్ మూవీస్ తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా అఖండ 2: తాండవం మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాలయ్య.. ఇప్పుడు డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే వారి కాంబోలో వీరసింహారెడ్డి సినిమా రాగా.. ఇప్పుడు మరోసారి కలిసి సినిమా చేస్తున్నారు.పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ తో రూపొందుతున్న ఆ సినిమాలో బాలయ్య డ్యూయల్ రోల్ పోషిస్తున్నారు. రెండు పాత్రలకు సంబంధించిన లుక్స్ ఇప్పటికే రిలీజ్ అయ్యి.. మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. సినిమాపై ఆడియన్స్ తోపాటు అభిమానుల్లో సూపర్ బజ్ క్రియేట్ చేశాయి. 2026 దసరాకు ఆ సినిమాతో బాలయ్య ప్రేక్షకుల ముందుకు రానున్నారని టాక్ వినిపిస్తోంది.అదే సమయంలో నాగార్జున ప్రస్తుతం తన 100వ సినిమా చేస్తున్నారు. చివరగా శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన కూలీ మూవీతో థియేటర్స్ లో సందడి చేసిన ఆయన.. ఇప్పుడు రా కార్తీక్ దర్శకత్వంలో కింగ్ 100 చేస్తున్నారు. యాక్షన్ ఫ్యామిలీ డ్రామాగా సినిమా ఉండనుందని తెలుస్తోంది. నాగ్ కెరీర్ లో ల్యాండ్ మార్క్ మూవీ కావడంతో అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు.అయితే ఇప్పుడు బాలయ్య, నాగ్ షూటింగ్స్ లో పాల్గొంటుండగా.. సోషల్ మీడియాలో కొత్త చర్చ మొదలైంది. వారిద్దరూ రూ.100 కోట్ల షేర్ మార్క్ ఎప్పుడు అందుకుంటారోనని అంతా మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికే కెరీర్ లో కొన్ని వందల సినిమాలు చేసిన వారు.. రూ.100 కోట్ల షేర్ ను ఏ మూవీతో కూడా సాధించలేదు. కానీ టాలీవుడ్ కు చెందిన అనేక మంది హీరోలు ఆ ఘనత అందుకున్నారు.సీనియర్ హీరోల్లో చిరంజీవి, వెంకటేష్ తోపాటు ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, రామ్ చరణ్, అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్ సహా పలువురు రూ.100 కోట్ల షేర్ ను ఆయా చిత్రాలతో ఇప్పటికే సాధించారు. అందుకే ఇప్పుడు బాలకృష్ణ, నాగార్జున వంతు మాత్రమే మిగిలింది. దీంతో తమ అప్ కమింగ్ మూవీస్ తో వారిద్దరూ ఆ మార్క్ ను అందుకోవాలని అంతా కోరుకుంటున్నారు.నిజానికి బాలయ్య.. అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి వంటి సినిమాలతో రూ.100 కోట్ల షేర్ దగ్గరకు వెళ్లి ఆగిపోయారు. నాగార్జున కూడా సేమ్ అంతే. ఆయన నటించిన సోగ్గాడే చిన్నినాయనా, బంగార్రాజు వంటి సినిమాలు రూ.70 కోట్ల షేర్ వరకు రాబట్టాయి. అందుకే ఇప్పుడు అప్ కమింగ్ మూవీలతో రూ.100 కోట్ల షేర్ మార్క్ ను నాగ్, బాలయ్య అందుకుంటారో లేదో అన్నది వేచి చూడాలి.

**నుపుర్ సనన్ ఆమె హల్దీ వేడుకలో పసుపు రంగులో మెరుస్తుంది**



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com